వైసీపీ నిరంకుశత్వ పాలనకు సమాధి కట్టాలి : కూన రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో జగన్ సర్కార్ ప్రజలకు భయోత్ప తానికి గురిచేసి,తాడిత పీడితశ్రామిక వర్గాలను వేధిస్తూ, బెదిరిస్తూ, ఆధిపత్యం చెలాయించే వైసిపి నిరంకుశత్వ పాలనకు సమాధి కట్టాలని తెలుగుదేశం శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రం పొందూరు లో జరిగే ఓ శుభ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అనుచరులు పల్లెల్లో వీధి గుండాలగా, దాదా గిరి చేలాయిస్తూ ప్రజలకు భయాందోళన కల్పించడం, వంచించడం, వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఆరో పించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. రక్తసంబంధికులను సహితం కడ తేర్చి గద్దెనెక్కిన క్రూర మృగాల పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు. దేశ చరిత్రలోఇంతటి దుష్పరి పాలనఎక్కడా లేదంటూఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో సిబిఐ వివేకా హత్య కేసును చేదిస్తుందని, నిందుతులపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. రాష్ట్రంలో వైసిపి దుష్పరి పాలనకు చరమగీతం పాడే విధంగా పార్టీ శ్రేణులు కదం తొక్కి కదలి రావాలనిఆయన కోరారు. వైసీపీకి ఓటమి భయంతో ప్రజలను స్వేచ్ఛగా బ్రతకనీ యకుండా భయాందోళన చెందే రీతిలో ప్రజల్లో చిచ్చిరేపి వేధింపుల వాతావరణన్ని సృష్టి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కక్ష సాధింపు పాలనే కనిపి స్తుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. వైసిపి మూడున్నర ఏళ్ల పాలనలో అప్పులాంధ్రగా చూపిన ఘనత జగన్మోహన్ రెడ్డి సర్కారికే దక్కిందన్నారు. ఉద్యోగులకు అందల మెక్కి స్తామన్న హామీలు నీటి మూటలు చేసిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణ పాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలివల్లి రామ్మోహనరావు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్ పొందూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో తాడివలస విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పొందూరు : మండలం తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష స్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరచి పతాకాలు సాధించారు. ఈ నెల 11, 12 తేదీల్లో కృష్ణా జిల్లా మాంటిసోరీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సభజూనియర్, క్యాడెట్ జూడో చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న మెట్ట చార్మి రజతం, మెట్ట చాందిని, కూన శివ రామరాజు, వాకముల కౌశిక్ కె. నితిన్లు కాంస్య పతకాలు సాధించారు. పతాకాలు సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పైడి సీతను హెచ్ఎం ఎల్.హేమనాచార్యులు అభినందించారు.

గంగమ్మ తల్లి పండగల్లో కూన రవికుమార్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : యాదవులు ప్రతిష్మాకంగా, ఎంతో గణంగా జరుపుకునే సంబరం గంగాళమ్మ సంబరం. సరు బుజ్జిలి మండలం, దకరవలస పంచా యతీలో తెలుగుదేశం కార్యకర్త కర్రీ రవణ ఆహ్వానం మేరకు శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు రవికుమార్ గంగాళమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయుకులు అంబాలా రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు తడేల రాజారావు, గ్రామ నాయుకులు జోగి రాంబాబు, టీడీపీ కార్యకర్తలు పాల్గున్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

విశాలాంధ్ర - కంచిలి : 14 ఏళ్లలోపు వయసు గల పిల్లలను పనుల్లో పెట్టుకుంటే సంబంధిత షాపు యజమానులపై కేసులు నమోదు చేస్తామని సోంపేట కార్మిక శాఖ అధికారి పి సూర్య నారాయణ హెచ్చరించారు. మంగళవారం జిల్లా మానవ అక్రమ రవాణా విభాగం ఎస్సై ఎస్ కేశవరావు, పోలీస్ సిబ్బందితో కలిసి కంచిలి లోని పలు దుకాణాలు, సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ బేకరీలో 14 ఏళ్ల లోపు బాలుడుతో పనిచేయడం గుర్తించారు. షాప్ యజమాని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ బాలలను ఎటువంటి పనుల్లో వినియోగించ కూడదన్నారు. ఈ తనిఖీల్లో ఐసిడిఎస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఏయూలో కాంట్రాక్ట్ బోధన సిబ్బంది జీతాల పెంపు



విశాలాంధ్ర - ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జీతాలను పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 110 ప్రకారం జీతాలను పెంచుతూ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ జీవో మేరకు వర్సిటీలో బోధనా సిబ్బంది జీతాల పెంపునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. జీవోలో పేర్కొన్న నిబంధన మేరకు అర్హత, సీనియారిటీ తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని సిబ్బంది జీతాల పెంపునకు ఈ కమిటీ సూచించింది. ఇంకా తేదా అది జూలై నుంచి ఈ జీతాల పెంపును వర్తింప జేశారు. దీనివల్ల గరిష్ట వేతనం 57,700గా నిర్ణయించారు. వర్సిటీలో పనిచేస్తున్న 60 మంది బోధనా సిబ్బందికి జీతాలు పెంపు వర్తించింది. జీతాల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బోధన సిబ్బంది వీసీని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ బోధనా సిబ్బంది పనితీరును మెరుగుపరచుకొని వర్సిటీ పేరును ఇనుమడింప జేయాలని సూచించారు. ప్రతి ఏడాది సిబ్బంది అకడమిక్ పని తీరును అంచనా వేస్తామన్నారు.

బాధితులకు బాసటగా...

నిత్యవసర సరుకులు అందజేసిన గొండుశంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరా శ్రయులుగా మిగిలిన రెల్ల గునేశ్వర్ కుటుం బానికి సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షులు, టీడీపీ యువ నాయకులు గొండు శంకర్ బాసటగా నిలిచారు. సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెల్లవీధికి చెందిన రెల్ల గునేశ్వరరావుకు చెందిన ఇళ్ళు కాలిపోవడంతో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డాడు. విషయం తెలుసుకున్న గొండు శంకర్ బాధితులను కలుసుకుని ధైర్యం చెప్పారు. 25 కేజీల రైస్ బాగ్‌తో పాటు నిత్య సరుకులు అందజేశారు. గొండు శంకర్‌తో పాటు మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ పాడ్రంకి శంకర్, టీడీపి సీనియర్ నాయ కులు పీవీ రమణ, టిఎస్ఎన్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లా నాగేంద్ర యాదవ్, జిల్లా కళ్యాణ రామ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఎన్‌టి ఆర్ టౌన్ అధ్యక్షులు బుర్రి మధు, భాషా షరీఫ్, దేవళ్ల విస్సు, చీపురు రమణ, లోట్టి జగన్, రావుల గాంధీ, నిజాం, రఫీ, గురుగుబిల్లి కమలనాథ్, చింత నిప్పుల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - గార/శ్రీకాకుళం రూరల్ : జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టడం ద్వారా కూలీలకు ఉపాధిని కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జివి చిట్టి రాజు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రూరల్ మండలం కుందువానిపేట గ్రామంలో జరుగు తున్న చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రెండు పూటలా కనీసం 6 గంటల సమయం పనులు చేసినట్లయితే రూ. 250 వేతనం అందుతుందని పేర్కొన్నారు. 100 రోజుల పని దినాలను కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాన్ని జాబ్ కార్డు ఉన్న వేతనదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పని ప్రదేశాలలో నీరు, నీడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. పంచాయితీ స్థాయిలో అన్ని రికార్డులను పూర్తి చేయాలని, అదేవిధంగా ఇ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మాత్రమే మస్టర్లు లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి వెంట ఏపిఓ సీతారాం, జేఈ పి బాలముకుంద బాబు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

16 కిలోల గంజాయి స్వాధీనం..ముగ్గురి అరెస్ట్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఒడిశా నుంచి సేకరించిన గంజాయిని ఆంధ్రాలోకి తరలిస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు గస్తీ కాసి 16కిలోల గంజా యిని స్వాధీనం చేసుకున్నారు. ఇన స్పెక్టర్ ఈశ్వర్‌చంద్ర ప్రసాద్ మంగళ వారం తన కార్యాలయంలో మీడియాకు వెల్లడించిన వివరాల మేరకు పురుషోత్తపురంకు ఒడిశా నుంచి గంజాయి అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో పట్టణ ఎస్సై కె. గోవందరావు, ఎస్.ఈ.బి సిబ్బంది ఉమ్మడి తనిఖీ ప్రాంగణం వద్ద కాపు కాసారు. బరంపురం వివిధ ప్రాంతాల నుండి గంజాయిని సేకరించి తీసుకువస్తున్న పురుషోత్త పురంకు చెందిన కైలాష్‌చంద్ర బెహరా, సంతోష్ మహంతిలను గుర్తించి వారిని అదుపులోనికి తీసుకుని విచారించారు. వారి నుండి గంజాయి మూట స్వాధీనం చేసుకుని పరిశీలించగా బహిరంగ మార్కెట్లో సుమారు 64వేల రూపాయల విలువైన 16కిలోల గంజాయి లభ్యమైంది. పురుషోత్తపురంకు చెందిన రెయ్యి సింహాచలంకు తాము విక్రయిస్తున్నట్లు వెల్లడికావడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ



విశాలాంధ్ర - జలుమూరు : శ్రీముఖలింగేశ్వర స్వామిని ఎస్పీ రాధిక దర్శించుకున్నారని ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ తెలిపారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పరిశీలనకు వస్తూ అంతరా లయంలో స్వామివారిని దర్శించు కున్నారన్నారు. వారి పేరున అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర వేద ఆశీర్వచనము తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు. ఎస్పీకి ఆలయ విశిష్టత తెలిపారు. వారి వెంట ఎస్సై పారినాయుడు, ఈవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు...ఎస్పీ : 18వ తేదీ శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని శ్రీముఖలింగంలో శ్రీముఖలింగేశ్వర ఆలయ ఉత్సవాలు కోరకు రూట్ మ్యాప్ ద్వారా బందోబస్తు ఏర్పాటును జిల్లా ఎస్పీ జీ. ఆర్ రాధిక మంగళ వారం పర్యవేక్షించారు. అనంతరం ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు, చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు అర్చకులు సూచనలు చేశారు.

బాధిత కుటుంబాల తరపున 27న ధర్నా

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

విశాలాంధ్ర - ఆమదాలవలస : బాధిత కుటుం బాలకు 25లక్షల రూపాయిలు పరిహారం ఇవ్వక పోతే ఈనెల 27వ తేదిన జిల్లా కలక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని వ్యవసాయకార్మి క సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఈశ్వరమ్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం ఆమదాలవలస మండలం మండాది గ్రామంలో లారీప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతు నలుగురు మహిళలు మృతి చెంది 11రోజులు అయినా ఇంతవరకు ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరం అన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఒక స్పీకర్ఉన్నారు. కాని నలుగురు మహిళలుదుర్మరణంచెందితేకనీసం పరా మర్శించ దానికి కూడతీరిక లేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఉపాది కూలీలు సోమరి పోతులు అని నిందలు వేసే దర్మానసోదరులారా కూలీలమరణాలు మీకంటికి కనిపించడం లేదా అని నిలదీశారు. మీ గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం మీపార్టి ప్రచారం కోసమాలేక ప్రజాసమస్యలు పరిస్కారంకోసమా చెప్పాలన్నారు. ప్రజలసొమ్ముతో హెదాలు అనుభవిస్తున్న మీరు ఉపాదికూలీలు నలుగురు లారీ ప్రమాదంలో మరణిస్తే మీకు పట్టదా అని ప్రశ్నించారు. అందుకోసం ఈనెల 27 తేది సోమవారం నాడు 25 లక్షల పరిహారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం అద్వర్యంలో కలక్టర్ కార్యలయం వద్ద ధర్న చెపడతామనివారుతెలిపారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : క్రీడలు మాన సిక ఉల్లాశానికి దోహద పడతాయని, ఇ లాంటి క్రీడల్లో పాల్గొని, మంచి భవిష్యత్తును ఎంచు కోవాలని సంతబొమ్మాళి జెడ్పిటిసి పాల వసంతరెడ్డి అన్నారు. మంగళ వారం హనుమంతు నాయుడుపేట పంచాయతీ సీతారాంపురంలో కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కబడ్డీ పోటీలో పాల్గొని జాతీయ స్థాయిలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతు నాయుడుపేట పంచాయతీ సర్పంచ్ పాల మహేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కర్ రావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ సుగ్గు శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ ధనుంజయ రెడ్డి, సీరపు నర్సింహామూర్తి, గిన్ని ప్రకాష్, భద్రాచలం లోకేష్, రమణ, పరపటి శ్రీను, దల్లి రాజన్న రెడ్డి, గిన్ని కాంతారావు, పలికల రాము, కె. శంకరరెడ్డి, వార్డు సభ్యులు, టోర్నమెంట్ నిర్వహిస్తున్న యూత్, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆహార సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అమృత కలశం పేరిట 50 నిరుపేద కుటుం బాలకు మంగళవారం ఆహార సరుకులను సరఫరా చేశారు. ఒక్కొక్క కుటుంబానికి ఆరు వేల రూపాయల విలువైన వస్తువులను ప్యాకెట్లలో నింపి అందజేయడం పట్ల ఆయా కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా యుగంధర్, బెల్లాన శ్రీకాంత్ మాట్లాడుతూ రోటరీక్లబ్ ద్వారా ఈ ఏడాది ప్రత్యేకంగా పేద వర్గాల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు దుద్ది శ్రీనివాసరావు, వద్ది శివశంకర్, మల్లా వెంకటరమణ, సానా గిరి, రవికుమార్, మోహనరావు, తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కలమటకు లేదు

విశాలాంధ్ర - హిరమండలం : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ కు లేదని పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్‌తో పాటు వైస్సార్సీపీ నాయకులు అన్నారు. మంగళవారం హిరమండలంలో వైస్సార్సీపీ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవి సురేష్, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు మాట్లాడు తూ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణకు సీఎం జగన్ పార్టీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే ను చేసారని ఎమ్మెల్యే అయిన తరువాత డబ్బుకు అమ్ముడు పోయి టీడీపీ లోచేరి టీడీపీ గుర్తుతో పోటీ చేసి పరాజయం పొంది ఇప్పుడు సీఎం జగనన్న ను విమర్శలు చేయడం సిగ్గు చేటని అన్నారు. 2024 ఎన్నికల్లో వై ఎస్ జగనన్నను సీఎం గాను, పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యులు రెడ్డి శాంతిని భారీ మెజారిటీ తో గెలిపించు కుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో బూర్లే శ్రీనివాస్ రావు, బూర శ్రీనివాస్, శైలాడ పాపారావు, టి.తవుడు, గొర్లె సురేష్, పి.శంకర్, ఎన్ రవి, రాడ లక్ష్మి నారాయణ, జోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప రాజనీతిజ్ఞుడు దామోదరం సంజీవయ్య



విశాలాంధ్ర - అరసవల్లి : తొలితరం మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చెరగని స్థానమని ఎన్నో సంస్కరణలు సంక్షేమానికి కృషి చేసిన దార్శినికుడు దామోదరం సంజీవయ్య అంటూ పలువురు దళిత బహుజన సంఘాల నాయకులు నివాళులర్పించారు. మంగళ వారం స్థానిక బాపూజీ కళామందిర్ ఎదురుగా దామోదరం సంజీవయ్య పార్కులో దళిత బహుజన సంఘాల జెఏసి నాయకులు ముఖ్య అతిధులుగా హాజరై కంత వేణు, తైక్వాండో శ్రీను, పిట్టా చంద్రవతిరావు, ఎల్. అనంతరావు, యజ్జల గురు మూర్తిలు దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో డాక్టర్ దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ నిబద్ధత గల దామోదరం సంజీవయ్యను తొలి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన సమయంలో కొంత మంది గిట్టని వ్యక్తులు అపవాదులు ప్రచారం చేసినప్పట్టికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా నీతి, నిజాయితీగల దామో దరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా అతి చిన్న వయస్సులోనే 38 ఏళ్లకే నాటి కాంగ్రెస్ అధిష్టానం నియమించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో ఆనేక మార్లు మంత్రి పదవి నిర్వహించారన్నారు. ఆయన ముఖ్యమంత్రి ఉన్న సమయంలో దళితులకు 6 లక్షల ఎకరాల ప్రభుత్వ బంజీర భూమిని పంపిణీ చేయడం ఒక చారిత్రక నిర్ణయమన్నారు. వృద్ధాప్య పింఛన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు లకినేని రవికుమార్, అర్జి కోటి, కోసూరు ఉదయ్‌కుమార్, అర్జి ఈశ్వరరావు, జె. రామా రావు, పెయ్యిల చంటి,పి.యస్.ఎన్.ఆర్.శర్మ, పుక్కల్ల నవీన్, తాళ్లడ శేఖర్, కిరణ్‌రెడ్డి, అర్జీ శ్రీకాంత్, నల్లబారికి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నందిగాం : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు మంగళవారం సైలాడ సచివాలయాన్ని ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది గ్రామస్తులతో జరిపిన సమావేశంలో తిలక్ మాట్లాడుతూ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు నేరుగా సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అందజేయడం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో కాలువలు రహదారులు సమస్యలను సర్పంచ్ సంభాన దానయ్య ఎంపీటీసీ సభ్యులు పిన్నింటి జయరాం వివరించారు. సమస్యలు పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తిలక్ హామీ ఇచ్చారు. ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని పనులు త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అందుతున్న పథకాల గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు అంబోదు విష్ణు, సర్పంచ్ బోరుభద్ర సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ రోజు సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం ద్వారా శారీరక వ్యాయామం అవుతుందని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీసీసీబీ కాలనీ ఆరోగ్య అధికారి డాక్టర్ జె.కృష్ణమోహన్ చెప్పారు. ఆయు ష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ ర్యాలీలో భాగంగా మంగళవారం శ్రీకాకుళం మున్సిపల్ పట్టణ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మేళాలు ప్రతి నెల 14వ తేదీన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రతీ రోజు సైకిల్ తొక్కడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంటాయన్నారు. క్యాన్సర్ వ్యాధి, గుండె జబ్బులు రాకుండా వ్యాయామం నియంత్రిస్తుందని, ప్రతి ఒక్కరూ కూడా వ్యాయామం చేయాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆ పరిధిలో ఉన్న ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా వాసుదేవస్వామి కళ్యాణ మహోత్సవం

మందసలో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ

విశాలాంధ్ర - మందస : మందస శ్రీవాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. 14వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ భూ సమేత శ్రీవాసుదేవస్వామి కళ్యాణ మహో త్సవం నయనానందకరంగా నిర్వహించారు. అశేష భక్తజనం ఆసీనులై ఉండగా వేద మంత్రోచ్చారణల నడుమ వాసుదేవుడు శ్రీదేవి భూదేవిలను వివాహ మాడారు. శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి, శ్రీత్రిదండి దేవనాథ్ రామానుజ జీయర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచార్యులు, వేద పండితులు ఆధ్వర్యంలో వాసుదేవుని కల్యాణ వైభవంగా నిర్వహించారు. పూబంతులాట, పుష్పమాల, కోలాటాలు, నృత్యాలు, కట్నాల చదివింపులను భక్తులు కన్నుల పండుగగా తిలకించి పులకించారు. యోగశాలలో విశేష హోమాలు, పారాయణంలు, జీయర్‌స్వాముల మంగళా శాసనములు, గరుడ వాహన సేవా అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కిడ్నీ వ్యాధితో ఇంటర్ విద్యార్థిని మృతి

(దాచిన చిత్రం)

విశాలాంధ్ర - పలాస/ వజ్రపుకొత్తూరు : కిడ్నీ వ్యాధితో రోజుకొకరు శ్మశాన తలుపులను తాకుతున్నారు. ఉద్దాన గ్రామాలు రోదనలతో అలిసిపోతున్నాయి. ప్రతి గ్రామంలో రోజు మృత్యు ఘంటికలు మ్రోగుతున్నాయి. శవాల మోతతో భుజాలు బరువెక్కుతున్నాయి. ఉద్దానం కన్నీరు పెడుతోంది.. అయినా వారిని ఓదార్చే వారు కరువయ్యారు. ప్రభుత్వం కిడ్నీ బాధితుల మొర ఆలకించినా వారికి స్వాంతన చేకూర్చ లేక పోతుంది. కిడ్నీ రోగికి పదివేలు పింఛను అందజేసినా సరిపోక పోవడంతో అప్పులు చేసి చికిత్స చేసుకుంటున్నారు. అయినా ఆయుష్ మాత్రం నిలవడం లేదు. ఇటీ వలే కిడ్నీ వ్యాధి బారిన పడి డయాలసిస్ చేసుకుంటున్న తామాడ లక్ష్మణ్, దోకులపాడుకు చెందిన ఈశ్వరమ్మ, ఎం.గడూరుకు చెందిన మురళీ మృత్యువాత పడ్డారు. వీరి బాటలోనే మండలం బైపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని దుమ్ము పూజిత (17) కిడ్నీ వ్యాధికి గురై జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తనువు చాలించింది. తండ్రి దుమ్ము పాపారావు ఆరు సంవత్స రాలు క్రితం కిడ్నీ వ్యాధితో మృతి చెందగా తల్లి రోహిని సిమ్మెంట్ పనులకు దినసరి కూలీకి వెళ్లి కుమార్తెను ఇంటర్ వరకు చదివించింది. విధి వారి కుటుంబంతో ఆటలాడుకుంటుంది. తల్లిని ఒంటిరిగా మిగిల్చి పూజిత దూరమైంది. ఈ సంఘటనతో బైపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడొచ్చు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఓసారి రక్తదానం చేసి ప్రమాధంలో ఉన్న ఒకరికి రక్తం ఇచ్చి వారి ప్రాణాలు కాపాడువచ్చునని కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక శ్రీ సత్యసాయి ఆలయంలో సాయిభక్తులు ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండుమూడు నెలలకోసారి మందిరంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్తధానం చేసి ఎంతో మంది ప్రాణాలకు కాపాడిన సాయిభక్తులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు కోరాడ ప్రదీప్, సాయితో పాటు కొత్తమ్మతల్లి ఆలయకమిటి అధ్యక్షుడు బోయిన క్రిష్టారావు తదితరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్, రెన్యువల్ లేని ఆసుపత్రులపై కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.మీనాక్షి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఏ.పి.ఎమ్.సి.ఇ యాక్ట్ 2008 మరియు క్లినికల్ ఎస్టాబ్లిస్మెంట్ యాక్ట్ మేరకు రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ కాని ఆసువత్రులపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.మీనాక్షి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రకటన జారీచేశారు. ఏ.పి.ఎమ్.సి.ఇ యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిస్మెంట్ యాక్ట్ జి.ఓ.నెం.135, 35ను అనుసరించి జిల్లాలోని హాస్పిటల్స్, ఫిజియోథెరపీ, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్స్ కొత్తగా ఏర్పాటైతే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకొని సర్టిఫికేట్ పొందాల్సి ఉందన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐదేళ్లు పూర్తి అయినవారు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకొని సర్టిఫికేట్ పొందాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ విధమైన రిజిస్ట్రేషన్, రెన్యువల్ లేకుండా నిర్వహించే ఆసుపత్రులు, ఫిజియోథెరపీ, డెంటల్ క్లినిక్స్, ల్యాబ్ లను రాష్ట్ర విజిలెన్స్ అధికారులు జిల్లాలో విస్తృతముగా తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. తనిఖీలో ఎటువంటి రిజిస్ట్రేషన్, రెన్యువల్ లేదని తేలితే వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు జరపాలి

విశాలాంధ్ర - కంచిలి : రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సి.పి.యం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, కార్యవర్గ సభ్యులు కె మోహనరావు కోరారు. మంగళ వారం కంచి లి సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ రైతుల వద్ద ధాన్యం చివర గింజ వరకు ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని అధికారులు చెపుతున్నారు కానీ, ఇప్పటికీ 50 శాతం కూడా కోనుగోలు చేయలేదన్నారు. ధాన్యం పొలాలులోనే ఉన్నాయని,. ఇంకా సగం మంది పొలంలో పెసర, మినుము పంటలు ఉన్నందున నూర్పులు చేయలేదు అని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ పూర్తి అయ్యింది అని మిల్లర్లు ధాన్యం తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులుస్పందించి రైతులు వద్ద ఉన్న ధాన్యం పూర్తిగా కొనుగోలు చెయ్యాలని, ఫిబ్రవరి 15 తేదీ వరకు గడువు పెట్టకుండా ధాన్యం కొనుగోలు సమయం పెంచాలని, ఏ మండలంలోని ధాన్యాన్ని ఆ మండలంలో ని మిల్లుకి పంపాలని కోరారు. ఈ సమావేశంలో సి.పి.యం పార్టీ నాయకులు యస్.లక్ష్మీనారాయణ, కె. గోపినాథ, పి.కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మహిళకు గాయాలు



విశాలాంధ్ర - మెళియాపుట్టి : పాఠశాలలో మద్యాహ్న భోజన నిర్వాహణలో భాగంగా విద్యార్థులకు వంట వండుతున్న క్రమంలో ఓ మహిళ చీరకు నిప్పు అంటుకుని గాయాలపాలయ్యిన సంఘటన జరిగింది దీనికి సంబంధించి ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గల జాడుపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ క్రమంలో గత కొంత కాలంగా మల్లిపెద్ది రమ (50) అనే మహిళ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు భోజనంను తయారు చేస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా అదే మాదిరిగా వంట చేస్తున్న క్రమంలో ఆకాస్మాత్తుగా ఆమె చీరకు వెనుక భాగంలో నిప్పు అంటుకోవడంతో ఆమె పక్కనే ఉన్న కృష్ణవేణి అనే మహిళ బిగ్గరగా అరవడంతో పాఠశాల గ్రామం మధ్యలో ఉండడంతో స్థానికులంతా పాఠశాలకు చేరుకొని మంటలను ఆర్పారు. అటుతర్వాత బాధిత మహిళను హుటాహుటిన స్థానికంగా గల చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం వైద్యులు హేమంతలక్ష్మీ బాధితరాలును పరిక్షించి గాయాలయ్యాయని ధృవీకరించి ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్యం కొరకు టెక్కలిలోని సామాజిక జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలియజేశారు.

విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలు పరిశీలన

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు చేపట్టి విద్యార్థుల ప్రగతి సామ ర్థ్యాలను వెలికి తీశారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేగవంతంగా ఫ్లై ఓవర్ వంతెన పనులు

మంత్రి డా.సీదిరి కృషి ఫలితమేనన్న నిర్వాసితులు

విశాలాంధ్ర - పలాస : నిత్యం రద్దీగా ఉంటూ పలాస, బెండిగేటు వద్ద గేట్లు పడడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అప్పటి టెక్కలి ఎమ్మెల్యే, దివంగత నేత హనుమంతు అప్పయ్యదొర 2006లో రెండు గేట్లు వద్ద ఫ్లై ఓవర్ వంతెనల నిర్మాణానికి అంకురార్పణ చేశారు. వాటి నిర్మాణానికి 28 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కోరారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయడంతో పలాస, బెండిగేటు ఎల్ సి గేట్లపై వంతెన నిర్మాణం పనులకు 2009లో శంకుస్థాపన చేశారు. పలాస ఫ్లై ఓవర్ పనులతో పాటు వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటు ఫ్లై ఓవర్ వంతెన పనులు ఒకేసారి ప్రారంభమయ్యాయి. బెండిగేటు ఫ్లై ఓవర్ వంతెన పనులు పూర్తయి వాహన రాకపోకలు నిత్యం జరుగుతున్నాయి. కాని పలాస రైల్వే ఓవర్ వంతెన పనులు నత్తనడకగా సాగుతుండటంతో వాహనాల రాకపోకలు తలనొప్పిగా మారింది. వంతెన పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నా పూర్తి కాకుండా నిలిచి పోయాయి. వంతెన నిర్మాణానికి రైల్వే శాఖ నుండి రూ.8.50 కోట్లు, రహదారి భవనాల శాఖ నుండి రూ.19.50 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో రైల్వే ట్రాక్‌పై 76 మీటర్లు పొడవున వంతెన పనులు, చినబడాం వైపు 520 మీటర్లు, కాశీబుగ్గ వైపు 280 మీటర్లు అప్రోచ్ రహదారి పనులు చేపట్టాల్సి ఉంది. ఐవిఆర్ సిఎల్ నిర్మాణ సంస్థకు 2012 అక్టోబర్‌లో టెండరు ఖరారైంది. రైల్వే శాఖ నుండి మంజూరైన రూ.8.50 కోట్లతో రైల్వేట్రాక్ పై భాగంలో వంతెన పనులు పూర్తి చేసినప్పటికీ రహదారుల భవనాల శాఖ పనులు సాంకేతిక లోపం, నిర్వాసితులకు పరిహారం అందించకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వాస్తవానికి 2014 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకు ప్రధాన కారణం వంతెన నిర్మాణంలో ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు గత టీడీపీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయక పోవడంతో ఫ్లై ఓవరు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ సమస్యపై డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యే హెరాదోలో రెండుసార్లు బాధితులతో సమావేశం నిర్వహించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మేరకు నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని అందజేయడంతో పాటు నివాస స్థలం కూడా మంజూరు చేయడంతో ఫ్లై ఓవరు నిర్మాణ పనులకు అటంకాలు తొలగిపోయాయి. అప్పటి నుంచి వంతెన నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఎన్నికల ముందు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన రెండు అతి ముఖ్యమైన హామీల్లో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం పూర్తి కావస్తూ మార్చి చివరలో ప్రారంభానికి సిద్ధమవుతుంది. వెంటనే రెండో హామీ అయిన కాశీబుగ్గ ఫ్లై ఓవరు నిర్మాణ పనులపై మంత్రి దృష్టి సారించడంతో రాత్రింబవళ్లు ఫ్లై ఓవరు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మరో 6 నెలల్లో పూర్తి చేసి ప్రజల కోర్కెలను నేరవేర్చాలనే కసితో పనులు సాగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కిడ్నీ ఆసుపత్రి నిర్మాణంతో ఉద్దాన ప్రజలు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులతో గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏడడుగులు నడిచి
ఏడు రోజులు గడవకుండానే.....అనంతలోకాలకు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : తండ్రి లేకపోయినా కుటుంభానికి అన్నీ తానై జీవనం సాగిస్తూ....అనుకూలవతిని సహధర్మ చారిణిగా పొందిన ఆనందం ఎంతోకాలం నిలవని విషాధంతో పట్టణంలో బెల్లుపడా కాలనీని శోకసంద్రంలో ముంచింది. అగ్ని సాక్షిగా ఏడడుగు నడిచి, ఇంటి తోరణాలు, బంధువుల హడావిడి ఉంటుండగానే కళకళలాడిన కొత్త జంటను విధి విగతజీవులను చేసింది. పెళ్ళిపీటల పై బంధువులను సంతోషపర్చిన నూతన దంపతులు అనంతలోకాలకు వెళ్ళిపోయారనే సమాచారంతో ఆ కుటుంభీకులు బంధువుల ఆర్తనాదాలతో పాటు స్థానికులను కలచివేసింది. ఎన్నో ఆశలతో పట్టణంలో బెల్లుపడా కాలనీకి చెందిన గవలావు సింహాచలం (వేణు)(26) స్థానికంగా కలివిడిగా ఉంటూ రత్తకన్న వద్ద ఓ వస్త్ర దుఖాణంలో పని చేసుకునేవాడు. తండ్రి రామారావు, అక్కచెల్లెలు రాజలక్ష్మి భర్తలు చనిపోవడంతో తల్లి నాగరత్నం, సోదరి పోషణ, కుటుంభ బాధ్యతల్లో అన్న వెంకటేష్‌కు తోడుగా నిలిచేవాడు. ఇటీవల దగ్గరి బంధువులు బరంపురంకు చెందిన గోపి-అరుణల కుమార్తె ప్రవళ్ళికతో వివాహం నిశ్చయమై ఈ నెల 10న సింహాచలం క్షేత్రంలో సాంప్రదాయకంగా పెళ్ళి జరిగింది. పెళ్ళి పీటలు దిగి వచ్చి, అత్త వారింటికి భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై సోమవారం వెళ్తుండగా రోడ్డు ప్రమాదం పసుపు పారాణి ఆరని నవ దంపతులను కబళించేసింది. గౌళంత్ర సమీపంలో ఓ ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో నవ వధువు ప్రవళ్ళిక (సుబద్ర) అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. తీవ్ర గాయాలపాలైన వేణును బరంపురం మెడికల్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా తుదిశ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న ఇరు కుటుంభాలు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

విశాలాంధ్ర - జలుమూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో మృతిచెందిన సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ జమ్ము లింగమూర్తి మృతదేహానికి సోమవారం జలుమూరు మండలం ఊడిగలపాడులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మృత దేహాన్ని పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం అయినటువంటి ఊడిగలపాడు తీసుకు వచ్చారు. అనంతరం పోలీసులు గాలిలో కాల్పులు జరిపి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

మహా శివరాత్రికి పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర - జలుమూరు : మండలంలో వెలసిన శ్రీముఖలింగంలో మూడు రోజుల పాటు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ పి పారి నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన ఆలయ పరిసరాలు పరిశీలించారు. ఏఎస్పీ ఆధ్వర్యంలో, కాశీబుగ్గ డిఎస్పీ కే శివరామిరెడ్డి నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీలు ఎస్ఐలు కానిస్టేబుళ్ల తదితర అధికారులు నిర్వహించనున్నారు.

వృత్తి విద్య నైపుణ్యతకు నైరా విద్యార్థులు పరిశీలన

విశాలాంధ్ర - బూర్జ : మండలంలోని పాలవలస యూనిట్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఏఖైమ మది నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం తమ వృత్తి విద్యలో భాగంగా పర్యవేక్షించారు. ముందుగా పాలవలస గ్రామంలో 5 ఎకరాల్లో వేసిన కూరగాయల పంటలను పరిశీలించి రైతుల యొక్క అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం రామన్నపేట యన్‌పి యమ్ షాపులో ఉన్న పకృతి వ్యవసాయ వనరులు మరియు ఉత్పత్తులను పరిశీలించారు. విత్తన గుళికలు తయారీ,మరియు డేమోలను సిబ్బంది వద్ద అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన డీపీఎం రేవతి, ప్రకృతి వ్యవసాయం కోసం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంటీ. ఎస్.చిన్నమ్మడు, లక్షున్నాయుడు ఎ2 'ఎస్ జగన్, శ్రావణి, ఐసీఆర్‌పీఎస్ పాల్గొన్నారు.

అమరజవాన్ల త్యాగం మరువలేనిది

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్నయాదవ్, డివిజన్ ఇన్‌చార్జ్ సుశీల

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అమర వీరుల త్యాగం మరువ లేనిదని, వారిని స్మరించుకోవడం దేశ పౌరులుగా మన కర్తవ్యమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు తోనంగి వెంకన్న యాదవ్, డివిజన్ ఇన్‌చార్జ్ కవ్వాడి సుశీల అన్నారు. 2019లో పూల్వానా ఘటనలో అసువులు బారిన 40 మంది అమర జవాన్లకు నివాళులర్పిస్తూ మంగళవారం సాయంత్రం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ గౌరవం కోసం ధైర్యంగా పోరాడి తమ ప్రాణాలను అర్పించిన గాల్వాన్ వీరులను త్యాగాలు వధా పోదని చెప్పారు. వారి ధైర్యం, శౌర్యం, అత్యున్నత త్యాగం ఎప్పటికీ మరచిపోలేనివని చెప్పారు. హయాతినగరం ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహించి జై జవాన్ జైజై జవాన్, అమర జవాన్లకు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సైకిల్ ఫర్ హెల్త్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సైకిలు తొక్కడం వలన శరీరంలోని కండరాలు బలపడతాయి. గుండెకు ఆరోగ్యం, ఒత్తిడి, మానసిక వేదనలను తగ్గిస్తుందని కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు లావణ్య, హరిక తెలియజేసారు. వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఎస్.కోట తలారి హెల్త్ వెల్నెస్ సెంటర్లో సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అలాగే కాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుంధతి, హెల్త్ సూపర్వైజర్ రామసత్యం, ఏఎన్ఎం రమణమ్మ, హెచ్.ఏరాము, ఎంఎల్హెచ్పీలు, ఆసాలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : కమిషనర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర - ఆమదాలవలస : నిర్దిష్టమైన, క్రమంతప్పని ఆరోగ్య అలవాట్లు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగంకావాలని కమిషనరు కె.అప్పలనాయుడు (పూ.అ.భా) పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మోనింగి వారి వీధి డాక్టర్ వై.యస్.ఆర్ పట్టణ ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ఆరోగ్య అవగానా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో అదుపు తప్పిన ఆహార అలవాట్లు, పరిశుభ్రత, పారిశుధ్యం, వాతావరణ మార్పులు తదితరాలవల్ల లెక్కకు మించి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వీటినుండి భావితరాల భవిష్యత్తుకు ముప్పు పొంచిఉందని, అందుకే నిర్దిష్ట వ్యాయామం, యోగా వంటి క్రమం తప్పని అల వాట్లతో ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. చికిత్స కంటే నివారణే ఉత్తమమైన సాధన అన్న నానుడి వీడ రాదన్నారు. ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి చిహ్నా మన్నారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, కె.వి.సుబ్రమణ్యం, సి.హెచ్.శ్రీనివాసరావు, పెంటయ్య, వైద్యురాలు బమ్మిడి నమ్రతా రాయ్, హెచ్.ఎం రమణమ్మ, ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటరమణ, వి.గోపీకృష్ణ, బి.పాపినాయుడు, వై.శ్యామలరావు, అరోగ్య కార్యదర్శులు జి.వరలక్ష్మి, కె.రమణ, పి.అమరావతి, వి.తులసీభాయ్, రమేష్ తదితర ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఈసీ మాత్రల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి : ఎంపీడీఓ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని 35 గ్రామ పంచాయతీలో అల్బెండజోల్, డి.ఇ.సి మాత్రల పంపిణీ కార్యక్రమంను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ కృష్ణ మహేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీతానగరం, పెదంకలం ప్రాథమిక అరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నులి పురుగులు, ఏలిక పాముల నివారణకు, తద్వారా సంభవించే రక్త హీనత నివారణకు అల్బెండజోల్, డి.ఇ.సి మాత్రలు ఉపయోగకరమన్నారు. బుదవారం ప్రతీ ఇంటింటికీ వైద్య సిబ్బంది వెళ్లి మందులు అందజేయాలని, తీసుకోనివారికి 16, 17తేదీల్లో కూడా పంపిణీ చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ వేసుకునే చర్యలు తీసుకోవాలని కోరారు. డిఐఒ డాక్టర్ జగన్, రెండు పి హెచ్ సిల వైద్యులు రాధాకాంత్, ఉషారాణిలు మాట్లాడుతూ 2నుండి 5 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు వంద మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర ఒకటి, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని సూచించారు. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు రెండు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్రలు రెండు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలన్నారు. 15 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి మూడు వందల మిల్లీ గ్రాముల డి.ఇ.సి మాత్ర మూడు, నాలుగు వందల మిల్లీ గ్రాముల అల్బెండజోల్ మాత్ర ఒకటి పంపిణీ చేయాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వసతగృహాలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో శతశాతం మాత్రలు పంపిణీ జరుగుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భిణీస్త్రీలకు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారికి ఈమాత్రలు వేయరాదన్నారు. ఆహారం తీసుకున్న తర్వాత మాత్రమే మాత్రలువేయాలని, ఖాళీకడుపుతో మాత్రలు తీసుకోరాదన్న విషయాన్ని అందరికీ తెలియజేయాలని కోరారు. ఈ మాత్రల వలన ప్రయోజనం తప్ప దుష్ప్ర భావాలు ఉండవని చెప్పారు. మాత్రలు వేసుకొన్న అనంతరం ఆరోగ్యంలో మార్పులు, అస్వస్థత కలిగినట్లు సందేహంఉంటే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ వర్మ, వైద్యసిబ్బంది, 21 గ్రామ సచివాలయాల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గింజరు గ్రామంలో సిరిమాను చెట్టు

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం గింజేరు గ్రామంలో గుర్తించిన ఎల్లమాంబ సిరిమాను చెట్టుకు మంగళవారము భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజన్న సూరిబాబు ఉపసర్పంచ్ రాజానకృష్ణ సిరిమను వృక్ష దాతలు ఈదాకు రాంబాబు తౌడు కుటుంబీకులు సిరిమను చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సిరిమాను చెట్టుపై గొడ్డలితో తొలివేటి వేశారు. గంట్యాడ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ఉత్సవ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వృక్ష దాతలు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

సైక్లింగ్ చేద్దాం క్యాన్సర్‌ను జయిద్దాం

- జాయింట్ కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్ : సైక్లింగ్ చేసి క్యాన్సర్ చేయొద్దామని జిల్లా జాయింట్ కలెక్టర్ బి ఆనంద్ అన్నారు మంగళవారం హెల్త్ మేళ సందర్భంగా మండలంలోని బందులప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి జగన్నాథరావు పి.హెచ్.సి వైద్య అధికారి తిరుమల ప్రసాద్ తో పాటు వైద్య అధికారులు పై సిబ్బంది పాల్గొన్నారు ఈ ర్యాలీలో పలు నినాదాలను చేశారు వ్యాయామం చేద్దాం - దృఢంగా ఉందాం వ్యాయామం చేద్దాం - బి.పి. ని జయిద్దాం వ్యాయామం చేద్దాం - గుండె జబ్బులు జయిద్దాం వ్యాయామం చేద్దాం - ఒత్తిడిని జయిద్దాం సైక్లింగ్ చేద్దాం - ఉల్లాసంగా ఉందాం సైక్లింగ్ చేద్దాం - కేన్సర్ ను జయిద్దా%శీ% సైక్లింగ్ చేద్దాం - అధిక క్యాలరీలు కరిగిద్దాం యోగా చేద్దాం - మనసుకు ప్రశాంతత నిద్దాం అని ప్రజలకు సూచించారు ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు పైడిరాజు ఎంపిక

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు మామిడిపల్లి గ్రామానికి చెందిన మహిళ కనకల. పైడిరాజు ఎంపిక అయినట్లు పైడిరాజు తెలిపారు. మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ గడిచిన నెల విశాఖపట్నం లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో 400,800,1500 మీటర్ల రన్నింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికకాబడ్డానన్నారు. ఫిబ్రవరి 10 నుండి 12 వ తేదీవరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మిద్నాపూర్ లో జరిగిన జాతీయస్థాయి పోటీలలో ప్రతిభ కన బరిచి పై మూడు విభాగాలలోనూ బంగారు పతకాలు సాధించానన్నారు. ఈ ఏడాది జూన్ లో శ్రీలంకలో జరగబోవు అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఎంపిక అయినట్లు ఆమె తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించేందుకు నిరంతర సాధన చేస్తున్నాన్నారు. మామిడిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో చదువుకున్న రోజులలో వ్యాయామ ఉపాధ్యాయుడు డా.పొట్నూరు.శ్రీరాములు వద్ద శిక్షణ తీసుకొని అనేక పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు పొందానన్నారు. ప్రస్తుతం గీతం డెంటల్ హాస్పిటల్ లో ఎఎన్ఎం గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు.తనని ఎంతగానో పోత్సహిస్తున్న తన భర్త గణపతికి,కోచ్ శ్రీరాములకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. పైడిరాజు కు గ్రామస్థులు అభినందనలు అందజేశారు.

ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన దేశం నాయకులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈమండలం గోవిందాపురం పంచాయతీ లో కల కోటబొమ్మాళి రైల్వే స్టేషన్ లో కరోన కారణంగా రద్దయిన పలాస విశాఖపట్నం ప్యాసింజర్ రైలు పునరుద్ధరణకు కృషిచేసిన పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, మండలంలో కల తెలుగుదేశం నాయకులు అభినందనలు తెలిపారు. కరోనా కారణంగా ఆగిన ఈ రైలును ఈనెల 15వ తేదీ నుంచి పునరుద్ధరణకు కృషి చేసిన ఎంపీ కు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రెడ్డి అప్పన్న. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శవ్వాన ప్రసాదరావు, అమ్మన్న నీలకంఠం, చిన్ను రవి, వడ్డీవాడ సర్పంచ్ గుట్ల మల్లేశ్వరరావు, గోవిందాపురం ఎంపీటీసీ మెండ త్రినాధరావు (సాయిరాం) సంతబొమ్మాళి మాజీ సర్పంచులు మెండ అప్పారావు, కుశెట్టి కాం తారావు, నరసాపురం మాజీ సర్పంచ్ మోదీ రామచంద్రరావు, తెలుగుదేశం పార్టీ యువకులు కూచెట్టి భాను ప్రకాష్, బెండి అరుణ్ కుమార్ లు అభినందనలు తెలిపారు. ఈ రైలు పునరుద్ధరించాలని గతంలో ఎంపీ రామ్మోహన్ నాయుడుకు దరఖాస్తు సమర్పించగా, రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి సంతబొమ్మాళి మండలంలో ఉన్న కోటబొమ్మాళి రైల్వే స్టేషన్, దండుగోపాలపురం లో నిలుపుదల చేసేందుకు, ఎంపీ రామ్మోహన్ నాయుడు ఎంతో కృషి చేశారని రెడ్డి అప్పన్న తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపు చేపడుతున్న అధికారులు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ఎలక్షన్ కమిషన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కొడ్ ప్రకటించిన నేపథ్యంలో మెళియాపుట్టి మండల కేంద్రంలో గల రాజకీయ నాయకులు ఫ్లెక్సీలను పై అధికారులు ఆదేశాలు మేరకు తొలగింపుల ప్రక్రియను క్రింది స్థాయి అధికారులు అమలు చేస్తున్నారు. ఫ్లెక్సీల తొలగింపులతో పాటు రాజకీయ నాయకుల విగ్రహాలకు గుడ్డను చుట్టినట్టు స్థానిక పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ రేఖ తెలిపారు. ఈ ఫ్లెక్సీల తొలగింపు చర్యలో ఆమెతో పాటుగా వీఆర్ఓ భాస్కర్ రావు, సచివాలయ మహిళా పోలీసు భారతి తదితరులున్నారు.

శివరాత్రి వేడుకలకు మంత్రి ధర్మానకు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : ఏటా నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు ఉమారుద్ర కోటేశ్వరాలయం సిద్ధమౌతోంది. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావును ఈ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ పాలక మండలి ఆహ్వానం అందించింది. ఆత్మీయ సత్కారం చేసింది. ఆయనతో పాటు యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు సైతం హాజరు కావాలని విన్నవించింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉత్సవాలను పురస్కరించుకు ని భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తనీయక అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ఆహ్వానం అందించిన వారిలో ఆలయ పాలక మండలి చైర్మన్ సుంకరి కృష్ణ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు ఉరిటి శ్రీనివాస్ రావు, అర్చకులు శ్రీరామ్మూర్తి, పాలక మండలి సభ్యులు నక్క రామరాజు, ఆది బాబు, వైఎస్సార్సీపీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, భాను ప్రసాద్ ఉన్నారు.

రీ సర్వేతో ఇబ్బందులు లేకుండా చూడాలి : ఎంపీపీ

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వేను పక్కాగా నిర్వహించి భవిష్యత్తులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు కోరారు. భూ రీసర్వేపై పలాస ఆర్‌డిఓ తమరాల సీతారామ్మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ హాజరై మాట్లాడారు. భూముల విషయంలో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వతంగా హద్దులు నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రయత్నం అందరికీ మరింత మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

శివాలయం ప్రతిష్టాపన ఉత్సవాలలో మాజీ కేంద్రమంత్రి దంపతులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం కాపుగోదాయవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శివపార్వతుల ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలలో, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, డాక్టర్ కిల్లి రామ మోహన్రావు పాల్గొన్నారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులకు బిందెలతో ముగ్రటలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనార్దన్ దంపతులు, ఎంపీటీసీ సింహాచలం దంపతులు, ఆలయ ధర్మకర్త కుత్తుమ శివ, కోటబొమ్మాళి పిఎసిఎస్ అధ్యక్షులు బాడన మురళి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, వైకాపా నాయకులు అంగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

విశాలాంధ్ర - మందస : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు అన్నారు. మంగళ వారం అంబటికంబారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పనితీరు, సౌకర్యాలు, విద్య ప్రగతి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో 44 మంది చిన్నారులు ఒకే గదిలో చదువుతున్నారని, అదనపు భవనం మంజూరు కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని అన్నారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు ఎస్.దుర్యోధన ఉన్నారు.

గడ్డికుప్ప దగ్ధం

విశాలాంధ్ర - పలాస : మండలం బొడ్డపాడు గ్రామంలో వెంకయ్యచెరువు సమీపంలో ఉన్న బొడ్డు బారికయ్య పొలంలో ఆవులు మేపుకునేందుకు తెచ్చుకున్న 8 లోడుల గడ్డి కుప్పలు మంగళవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ సమాచారం తెలుసుకున్న వెంటను కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. విఆర్‌వో యర్రయ్య, తలయారి ఇందిరా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈప్రమాదంలో 70వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు వంకల అప్పయ్య, మాజీ ఎంపిటిసి మద్దిల రామారావు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

పంచదామక్షేత్రంలో 17 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో గల చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో గల శ్రీ పంచ ధామక్షేత్రంలో ఈనెల 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు తృతీయ శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ఆలయవ్యవస్థాపకుడు ఉప్పాడ కనకరాజు మంగళవారం తెలిపారు. ఈ మూడు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు 18వ తేదీన వెల్లిమర్ల శ్రీ దుర్గా మహాపీఠం ఉత్తర పీఠాధిపతి శ్రవణ చైతన్యానందచిన్నస్వామిచే స్పటిక లింగ అభిషేకం, అనుష్టానంనీరాజనంతో పాటు రుద్రాభిషేకం, భిష్మాభిషేకం, లింగోర్భవము నిర్వ హించటం జరుగుతుందన్నారు. అలాగే శనివారం మధ్యాహ్నం మహాఅన్నసంతర్పణ జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని భక్తులు సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.

నష్టపోతున్న వ్యాపారులు

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి టౌన్‌లో సంతోషిమాత ఆలయం దగ్గర పాత ఖాణా పునః నిర్మాణం పనులు ఏకకాలంలో ఒకేసారి చేపట్టే తీరు స్థానికుల వ్యాపారానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లు తుందని బీజేపీ నియోజక వర్గం కన్వీనర్ డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులకు అవగాహన లేకపోతే సంబంధిత అధికారులైన సరైన అవగాహనతో రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రణాళిక ప్రకారం పని చేపట్టకపోవడం వ్యాపారవర్గాలకు తీరని నష్టం వాటిల్లిందని ఉదయ్ భాస్కర్ విచారం వ్యక్తం చేశారు. ప్రజలపట్ల, వ్యాపార వర్గాలపట్ల నాయకులకు నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. కనీసం పాదచోదకులకు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించివుంటే వ్యాపారవర్గాలకు మేలు జరిగేదని సూచించారు. ఈ పని పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలు కూడా వున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న వైఖరి భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మరణించిన సుమిత్ర : టెక్కలి మండలం గూడెం గ్రామానికి చెందిన కొర్లాన. సుమిత్ర.(24) భర్త కొర్లాన. చిన్న బాబు. వీరిద్దరికీ వివాహమై మూడేళ్ళు అయింది. 5వ తేది న రాత్రి 10.30ని "సాలకు నివాసముంటున్న ఇంట్లో వంట చేస్తుండగా, సుమిత్రకు ప్రమాదశత్తు మంటలో అంటుకున్నాయి గాయపడిన సుమిత్రకు టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రి నుండి నుండి శ్రీకాకుళం రిఫర్ ఇవ్వగా. శ్రీకాకుళం నుండి విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు సుమిత్ర వైద్యం పొందుతూ సోమవారం సాయంత్రం 6:00 గం కి మరణించింది. టెక్కలి గూడెం గ్రామానికి రెవిన్యూ తాసిల్దార్ మరియు పోలీస్ సిబ్బంది వెళ్లి పంచ నామాలు పూర్తి చేశారు ఈ సంఘటనపై టెక్కలి ఎస్ ఐ ఎల్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.